రాగమాలిక

ఎస్. ఇందిరాదేవి

రాత్రి పదిగంటలు దాటింది.

"తలుపుతియ్ - ప్రభా!" తూలుతూ తలుపనుకుని గోడమీద బాదుతున్నాడు మురళీమోహన్.

తలుపుతీసి భర్తను పట్టుకుని నడిపించబోయింది ప్రభ.

"ఏయ్! లోపలికి తీసుకెళ్ళమంటే బయటికి తీసుకెళ్తావేం? అంత తెలీకుండా తప్పతాగి వచ్చాననుకున్నావా ఫూల్" అంటూ చెంపన చెళ్ళున కొట్టాడతను.

"లోపలికే తీసుకెళ్తున్నానండీ -ఎవరన్నా చూస్తే బావుండదు. తొందరగా రండి" అంటూ గుడ్లనీరు గుడ్ల కుక్కుకుంటూ నడిపించుకెళ్ళిందామె బలవంతంగా.

"ఏం చూస్తే- నన్నెవరే అనేది..." అంటూ అతను తిడుతున్న బూతులు లీలగా విన్పిస్తూనేవున్నై.

ఆ "ఎవరన్నా" పేరు ఆనందవల్లి. పక్కింటి కిటికీలోంచీ చూస్తూ గిజగిజలాడిపోయింది.

"ఆఁనా పూజ అయింది ఇంక వడ్డిస్తావా?" అని లోపల్నించి భర్త యజ్ఞనారాయణ కేకెయ్యడంతో వంటింట్లోకి నడిచింది.

ఎవరింట్లోనో పీఠాధిపతికి పాదపూజ జరుగుతుంటే చూడటానికి వెళ్ళి వచ్చేప్పటికి పొద్దుపోయిందతనికి - ఎంత రాత్రయినా అనుష్ఠానం మటుకు మానడు యజ్ఞనారాయణ.

"ఓం సత్యంత్వర్తేన పరిషంచ్యామి. అమృతమస్తు" అంటూ ఔపోసన పడుతున్నవాడు కాస్తా ఆగి, అలా వున్నావేం ఆనందా? అని అడిగాడు.

"నేనా?" అని శుష్కంగానవ్విందామె

ఇంక అతనూ రెట్టించలేదు.

భోజనంకాగానే తమలపాకు చిలకలు అందించబోయింది ఆనంద-

అతను చప్పున చేత్తో అందుకున్నాడు.

ఆమె మనస్సునిండా వాడిన మల్లెల్లాంటి ఊహలు - తను చేతికి అందించ

కోవటం 'అతను' మారాంచేస్తూ నోరు పట్టటం, తన చెక్కిళ్ళపై కోటిసిగ్గులు- అతని కళ్ళల్లో శతకోటి మెరుపులు-

"ఇవాళ ఏదో ఆలోచనలో మునిగి పోయినావుకదు అనందాః సరే నిన్ను డిస్టర్బ్ చెయ్యటమెందుకు నేను పడుకుంటున్నా" అంటూ తన మంచంమీద తూర్పుముఖంగా కూచుని నారాయణ కవచం చదువుకోవటం మొదలుపెట్టాడు యజ్ఞనారాయణ.

ఆమె మనసులో పునరావృతమై మంటలు రేకెత్తిస్తున్నై ఊహలురమ్యంగా అలంకరించబడిన తన పడకగదిలో ఒక్కటే ఒక్క చక్కని మంచం - మనోహరమైన వాతావరణంలో పరువాలు సంపడించి తొందరచేస్తుంటే - ఓహ్ - అలకలు - బ్రతిమిలాటలూ బిగికౌగిళ్లూ, సరదాలూ, తమాషాలూ... అవన్నీ ఏమైపోయినై? హుం అని కసిగా నిట్టూర్చింది - కన్నీటితో దిండు తడిసిపోయింది,

పక్కింట్లో.

"ఏయ్ః దొంగా తప్పించుకొచ్చేశావాః" అంటూ చాపమీదపడుకున్న ప్రభను లేపేవాడు మురళీమోహన్.

'మీరు మంచంమీదికెళ్ళి పడుకోండి, ప్లీజ్" బతిమాలిందతన్ని.

"ఉహుఁ నువ్వెక్కడుంటే నేనూ అక్కడే..."

ఆమెకి వెలపరం పుట్టుకొచ్చింది.

అతను ఇంటికొచ్చి వాంతిచేసుకోవటం గుర్తుకొచ్చింది. ఆ వాసనా, ఎఱ్ఱటి కళ్ళూ, రేగినజుట్టూ, వ్వ్... ముద్ద మాటలతోకాసేపు ప్రేమఒలకబొయ్యటం మళ్ళీ అంతలోనే తిట్టడం కొట్టటం- మళ్ళీ లాలించటం ... హు - ఎంత అసహ్యమైన పరిస్థితి !

తనెలాంటిది? తను పుట్టిన కుటుంబం ఎలాంటిది. తన ఉద్దేశాలూ ఆదర్శాలూ ఎలాంటివి. నిరాడంబరంగా నిర్మలంగా గడపుదామని ఆశ్డాడిన జీవితం ఈ మోహజాలంలో ఈ కృత్రిమ వాతావరణంలో, దుష్ట సాహచర్యంలో పడిపోయిందేమిటిః బూడిదలో పన్నీరు పోసిన దేవుడెంతనిర్దయుడు పురోడాశం కుక్కముట్టుకున్నట్టే అయిందే భగవంతుడా !

అతనా చాపమీదనే పడి నిద్రపోతున్నాడు. సరిగ్గా పడుకోబెట్టి దుప్పటి కప్పి ఇవతలి గదిలోకొచ్చి పడుకుంది. "వచ్చేశావా నువ్వు" అని యధాప్రకారంగ ఆ గదిగోడలు నిట్టూర్చినై.

* * *

జరీపూలు కుట్టిన చిలకపచ్చరంగు ఫారెన్ నైలాన్‌చీర కట్టుకుని పచ్చల నెక్లెస్ పెట్టుకుని అప్టుడేట్‌గా తయారై భర్తతో కలిసి ఎక్కడికో వెళ్తున్నప్రభను కన్నార్పకుండా చూసింది ఆనంద చాటుగాగుమ్మంలో నిలబడి.

ఆమె పక్కన అతను ... ఖరీదైన

డ్రెస్‌లో నిగనిగలాడే బూట్లతో నవ మన్మధుడేమో అన్నట్లు డ్రీమ్‌గా తయారై వెళుతున్నాడు.

"అయ్యో! ఇలా - ఇలా ఎందుకు జరిగింది...?"

"ఆంజనేయస్వామి గుళ్ళో స్వామీజీ మీటింగుంది. నేను వెళ్తున్నా - నాకోసం చూడకు. నువ్వు అన్నంతినేసి పడుకో" అని చెప్పివెళ్ళాడు యజ్ఞనారాయణ.

పల్చగా విభూతిరేఖలతో-క్రాపులో కన్పించీ కన్పించకుండా వున్న పిలకతో అక్షింతలబొట్టుతో, పంచె లాల్చీ వేసుకుని, ఆకుచెప్పులుతొడుక్కుని వెళ్తున్న భర్తనూ, ఫుల్‌సూట్‌లో నుదుటిమీద పడి అల్లరిచేసే ఉంగరాలజుట్టుతో సైడ్ లాక్స్‌తో ఉన్న అతన్నీ ఆమె మనసులో పక్కపక్కన నిలబెట్టి మార్చి మార్చి చూసింది. దీర్ఘ దీర్ఘంగా నిట్టూర్చింది...

*   *   *

'మీరేనా ఆనందవల్లి'.

అని అడుగుతున్న అందమైన యువకుణ్ణి ఆశ్చర్యంగా చూసింది ఆనంద-

"రిక్షాలో బుక్స్ వదిలేసివెళ్ళారు-" అంటూ అందించాడతను ఆమె నివ్వెరపాటుకి చిన్నగా నవ్వుతూ-

"చాలా — చాలా థాంక్సండీ - ఈ బుక్స్ మళ్ళీ దొరుకుతయ్యనుకోలేదు. నా అదృష్టంకొద్దీ మీకళ్ళబడినై. ఇంకోళ్ళైతే తెద్దురో లేరో! బుక్స్‌మీద పేరూ,

సెక్షనూ, కాలేజీ రాయటం మంచిదే అయింది-" అని తనివితీరా పుస్తకాల వంక చూసుకుంది ఆనంద.

ఒకానొక పెద్ద ఆఫీసులో చిన్న క్లర్కు సోమసుందరం. అయిదుగురు పిల్లల్లోకి పెద్దపిల్ల అయిన ఆనందవల్లిని పట్టుదలతో కాలేజీలో బిఎస్సీలో చేర్పించాడాయన అందుకు తగినట్లు ఆ పిల్ల కూడా చక్కగా చదువుకుంటుంది బుద్ధిమంతురాలని పేరుతెచ్చుకుంది. మ్యూజిక్ కాలేజీలోచేరి డిప్లొమాకూడా తెచ్చుకుంది. అప్పుడప్పుడు రేడియోలో పాడి చిన్న చిన్న సాయాలు చేస్తుంటుంది తండ్రికి ఆర్థికంగా. ఒకరోజు ఏదో సభలో ప్రార్థనగేయాన్ని పాడింది - ఇంటికి వచ్చేస్తుంటే అతను కన్పించాడూ యాదృచ్ఛికంగా.

"చాలాబాగా పాడేరండీ-ఇంకొంచెం కృషిచేస్తే మీరు..." అంటుంటే

"రిక్షాకావాలమ్మా?" అంటూవచ్చాడు రిక్షా అతను–

తనమాటకు అడ్డువచ్చినందుకు కోపంగాచూసి "అక్కర్లేదు" అన్నాడు.

"ఆదేమిటి?" అని బిత్తరపోయిం దామె!

"మీరు నా కార్లో వస్తున్నారుగనక" అని మామూలుగా అని చప్పున రెండు చేతులూ జోడించి 'ప్లీజ్' అన్నాడు ప్రార్థిస్తున్నట్లు–

ఆమెకి నవ్వొచ్చింది.

ఆ నవ్వులో పూలజల్లులు కురిసి ఆ పూల పరిమళాలు కన్నె హృదయం నిండా గాఢంగా గాఢ గాఢంగా అవ రించినై.

* * *

పేరంటానికి పిలిస్తేవచ్చి సత్య నారాయణవ్రతం చూస్తూ కూచుందన్న మాటేగాని మనస్సు ఉగ్గబట్టుకోవటం కష్టమైపోతోంది ప్రభకి – గోచీ పోసి మడికట్టుకున్న జరీచీరతో తలంటుకున్న జుట్టు వదులుగా ముడివేసుకుని చేమంతి పువ్వు తురుముకుని కాళ్ళకు పసుపు రాచుకుని నుదుట గుండ్రని కుంకుమ బొట్టు పెట్టుకుని భర్తపక్కన ఒద్దికగా కూచుని పూజచేస్తోంది ఆనందవల్లి.

"ఎంత అదృష్టవంతురాలు! అటు వంటి భర్త ఎందరికి దొరికేను? ఎంత పూజచేసుకుంచేను?" అని నిట్టూర్చింది ప్రభ.

విశాలమై అనాచ్ఛాదితమైన వక్ష స్థలంమీద జందెం కన్పిస్తుంటే జరీఅంచు ఉత్తరీయం 'నిండుగా సరిగా కప్పు కుంటున్నాడతను. పళ్ళు గిట్టకరుచు కున్నది ప్రభ – ఎందుకిలా జరిగింది? అతని పక్కన – ఆమె....?...

* * *

"ఎయ్! గుండూ!" అని అరిచింది ఆ పిల్ల – హోమం చేస్తున్న ఎనిమిదేళ్ళ పిల్లవాడు అప్రయత్నంగా తలెత్తాడు.

"పిప్పు పగలాలా ఏమే నీకు? అట్లా పిలవొద్దని ఎన్నిసార్లుచెప్పాను" అని గద్దించిందామె తల్లి.

పిల్లవాడి బిక్కమొహంచూసి పెద్దలు ముద్దుగా నవ్వుకుని ఓదార్చారు. అతను మంత్రం సుష్టుగా చెప్తుంటే ముగ్ధులై నారు.

ఆ పిల్లపేరు చంద్రప్రభ – ఆ పిల్ల వాడిపేరు యజ్ఞనారాయణ దీక్షితులు వాళ్ళిద్దరివీ పక్క పక్క ఇళ్ళే కావ టంతో వాళ్ళ స్నేహలత పెరిగి దట్టంగా అల్లుకుని విడదీయరానంతటిదై పో యింది. ఎందుకంటే ఇద్దరితల్లిదండ్రులూ సదాచారంమీద పూర్వపద్ధతుల మీద నమ్మకంగలవారే – అప్పట్లో వియ్యమందటానికి పెద్ద అభ్యంతరాలేం లేవుపైగా—

* * *

"సాయంత్రం పార్టీవుంది. నేను

వచ్చేప్పటికి రెడీగావాలి రాణీ!'' అన్నాడు మురళి.

ఆమె చేతిలో కాఫీకప్పు వణికింది.

''పార్టీయా?''

''ఊఁ ఏం?''

''అట్లాంటిదేనా?''

''అంటే?''

''అంటేనా? ఆడామగా అనే విచక్షణ లేకుండా, ఇది తినదగినది ఇది తినదగనిది అని లేకుండా...''

''నోర్మూయ్! నా ఖర్మకాలి కట్టుకున్నా నిన్ను. ఇంత ఆఫీసరై వుండి అంత పల్లెటూరిదాన్ని చేసుకోవటమేమిటి లేక పోతే-ఎంత మా అమ్మా నాన్నల వత్తిడి అయితేమటుకు? ఏమిటో ఆ నిర్వేదంలో తప్పనిసరై 'ఊఁ' అన్నా - ఒక్కసుఖంలేదుకదా నీతో. అసలు నువ్వు పెళ్ళెందుకుచేసుకున్నావు ఐహిక సుఖాలమీద అంత విరక్తివుంటేసన్యాసం పుచ్చుకోకపోయినావా? నా ప్రాణం తియ్యకపోతే...? ఛీ-'' అంటూ కాఫీ కప్పు కాలితో తన్నేసి వెళ్ళిపోయినాడు మురళి.

సాయంత్రం ఆఫీసునించి వచ్చి అలసటగా సోఫాలో వాలి కళ్ళుమూసుకున్నాడు.

నుదుట చల్లని చెయ్యిపడటంతో కళ్ళువిప్పి చూశాడు.

ఆదుర్దాగా చూస్తున్నది ప్రభ—

అమాంతం ఆమెని దగ్గిరికి లాక్కోవాలన్పించింది - కానీ—

''అలా వున్నారేం? ఆఫీసులో వర్కు ఎక్కువైనట్లుంది'' అని తనే ప్రశ్న వేసుకుని జవాబు చెప్పుకుంది.

''పోన్లె - పార్టీకి రాకపోతేపోయినావు. నీకోసం చీరతెచ్చాను చూడు పొద్దున ఏదేదో వాగి నీ మనసు బాధ పెట్టినట్లున్నా - ఏమనుకోవద్దు మరి'' అన్నాడు—

''ఇప్పుడెందుకండీ ఇంతఖరీదుపెట్టి ఈ చీర?''

ఉసూరు మన్నాదతను.

''సరేగాని లేచి కొంచెం కాఫీ తాగండి-''

తల అడ్డంగా ఊపాడు.

''ఏమిటండీ ఆ గారాబం?'' చిన్నగా నవ్వింది.

"నన్ను కూచోపెట్టి తాగించాలి"-

"ఛీ-నేనా?"

అతని మొహం ఒక్కక్షణం మాడిపోయింది.

"నువ్వే - రేపొద్దున నీకో బుల్లి పాపాయిపుడితే తాగించవూ?"

"పొండి - ఏంమాటలవ్వి" అంటూ ఆమె వచ్చి గుండెల్లో తలదాచుకుంటే తను 'ఆమె' ముంగురులు సవరిస్తూ...

హఠాత్తుగా గంభీరంగా అయిపోయిన భార్య మొహంచూసి అతని ఊహాలమనోహారం పుటుక్కున తెగిపోయింది. వెంటనే లేచి డ్రెస్ మార్చుకుని బయటికెళ్ళిపోయినాడు.

చల్లారిపోయిన కాఫీవంకపిచ్చిదానిలా చూసింది ప్రభ —

* * *

"ఏమండీ?"

తెల్లనిచీరకట్టుకుని మల్లెలు పెట్టుకుని మృదువుగా పిలిచిన భార్యను చిత్రంగా చూశాడు యజ్ఞనారాయణ.

"మాట్లాడరేమిటండీ" అన్నది ఆనంద.

"ఏంమాట్లాడను? నిన్నిలాచూస్తుంటే నాకు మాటలేం వస్తాయి?" అంటూ చేతులుచాచి తనబాహుద్వయంలో బంధిసే—?—అనుకుంటూ—

"ఈ చీర కొత్తదికదా అనిచూస్తున్నా ఇప్పుడు గడివిప్పావెందుకు? ఏ పండక్కో కట్టుకుంటే పోయేదిగా - ఈ ఐదిపంతులు పండక్కి ఇంకోటి కొనమంటే కొనగలడా? నువ్వలా కోపం తెచ్చుకోకు నేననటం ఏమిటంటే"...

ఊహలకి జీవితానికి ఉన్న పొత్తు చూసి ఆక్రోశించిందామె హృదయం - ఇలా అన్నది—

"నాకు నా భర్త సన్నిధికంటే వేరే పండగలేదు. అసలు పండక్కి చీర కొనమని ఎప్పుడూ అననునేను. ఇవాళ మీరు ఏ సభకి వెళ్ళకుండా ఇంట్లోనే వున్నారు. అంతే చాలని కట్టుకున్నానండీ..."

"సరి? ఇవాళ ఏకాశి - ఇంక నీ మంచంమీద కెళ్ళి పడుకో" అంటూ సీతారామాంజనేయం చదువుకోవటంలో పడ్డాడు యజ్ఞనారాయణ.

"హుం ఎన్నాళ్ళిలా ఏకాశనీ పౌర్ణమనీ, అమావాస్యనీ సభలనీ సమావేశాలనీ నన్నెందుకిలా ఏడిపిస్తారు? మీకు నేనంటే బొత్తిగా ఇష్టంలేదని తెలుస్తూనేవుంది. నేను తట్టుకోలేకపోతున్నా" అంటూ రెండుచేతుల్లో మొహం దాచుకుంది ఆనందవల్లి.

నవ్వలేక నవ్వాశతను పల్చగా—

"నేనుమటుకు తట్టుకోగలుగుతున్నానా?" అనుకున్నాడు. అతని స్థితికి అతనికే ఏడుపొచ్చింది. ఇలాంటప్పుడు సాంత్వన లభించేది ఒకచేచోట - నిత్యన్నపళంగా వేణుగోపాలస్వామి గుడికి బయల్దేరాడు.

రుక్మిణీ సహితుడైన స్వామివారికి అర్చన చేయించి ప్రసాదం తీసుకుని కళ్యాణమండపం దగ్గిరకొచ్చి కూచు న్నాడు.

మందం మందం మధురనినదె :వేణు
మాపూరయంతం
బృందం బృందారక భువిచార
యంతం చరంతం

అని కళ్ళు మూసుకుని మృదు స్వరంతో ధ్యానంచేసుకున్నాడు.

"యజ్ఞా!" అన్న అతి మధురమైన పిలుపు. అతని నరనరానా గిలిగింతలు పెట్టే పిలుపు విన్పించింది.

ప్రేమంతా కళ్ళల్లో నింపుకుని అత నలా మాట్లాడకుండా చూస్తుంటే గుండె తరుక్కుపోయిందామెకి—

"నా పేరు పలకటంకూడా ఇష్టం లేదా యజ్ఞా! నీకు? అప్పుడు నాదేవి వనీ నా రాణివనీ మన్నించేవాడివే-"

"ప్రభా!"

"యజ్ఞా! నిన్నిలా పక్కఇంట్లోనే ఇంకొక స్త్రీతో కలిసి వుంటుంటే చూసి భరించలేకపోతున్నా."

"తప్పు ప్రభా! నువ్వలా అన కూడదు."

"ఇంకెలా అనను? ఉన్న నిజం అది. ఇతరులతో చెప్పుకోవటానికి లేనేలేదు నీతోనైనా చెప్పుకోవద్దా?

"నేనుమటుకు ఎవరితో చెప్పుకునేది ప్రభా?"

"యజ్ఞా!"

"ఔను. నిన్ను మర్చిపోలేక, నా భార్యకి న్యాయంచెయ్యలేక నేనెలాఅలమ టించి పోతున్నానో భగవంతుడికి తెలుసు. ఏ పూజలవల్లా ఏ ధ్యానాలవల్లా ఏ వేదాంతంవల్లా ఏ అనుష్ఠానాలవల్లా ఏ ఉపదేశాలవల్లా నాకు శాంతి కలగట ల్లేదు. ప్రభా! నువ్వొక్కదానివే నాకు శాంతి కలిగించగలవు. ఇందుకు నన్ను క్షమించు. నీ పెళ్ళై సుఖంగా భర్తతో కాపరం చేసుకుంటున్న ఇల్లాలితో ఇలా మాట్లాడినందుకు—"

"నేను నా భర్తకి న్యాయం చేస్తున్నా ననుకుంటు న్నావా యజ్ఞా!

నా క్షోభ మరీ ఘోరంగావుంది. ఆ అలవాట్లూ ఆ మనిషీ-చ - ఇటువంటి మహోత్తమ పవిత్ర జీవితాన్ని కోరు కున్న నాకు ఆ జీవితం ఎంత దుర్భ రంగా వుందో చెప్పలేను. ఆయన మనస్సు చాలా మంచిది. అంత చెడ్డఅల

వాట్లు ఎందుకు చేసుకున్నారో అన్పిస్తుంది. నాతో మంచిగా ఉండటానికే ప్రయత్నిస్తారు. కానీ నేను-నేనే నిన్ను మర్చిపోలేక పోతున్నా" కన్నీళ్ళు తుడుచుకుంది ప్రభ—

అతనామె వంక ఆవేదనగా చూశాడు

"ఏమిటియజ్ఞా! అలా చూస్తున్నావు-నాకు భయమేస్తున్నదీ!'' అన్నదామె-

"మనవల్ల రెండు నిండు జీవితాలు అన్యాయంగా బలైపోతున్నయ్యే అని''

నువ్వెప్పుడూ అంతే - ముందుమన జీవితాలను గురించి ఆలోచించు నీ అంత సమ్యక్ దృష్టి సమభావం నాకు లేకపోవచ్చు. నేను మామూలుమనిషిని"

''నన్నేం చెయ్యమంటావింతకీ?"

"నేను చెప్పింది వింటావా మరి?"

"ధర్మబద్ధంకూడా అయితే..."

"పిచ్చియజ్ఞా! మానవత్వం-ధర్మం-ఇలాంటి పిచ్చులున్న మనిషి ఈ రోజుల్లో పుట్టటం ఆశ్చర్యమే.నాఉద్దేశం చెప్తా విను. ధర్మమనేది దేశ కాలపరిస్థితులవల్ల మారుతుంటుంది. జీవితానందాన్ని అన్యాయంగా బలిచేసుకోమని ఏ శాస్త్రమూ చెప్పదు. చెప్పినా పాటించక్కర్లేదంటాను.అప్పుడు ద్రౌపదికి అయిదుగురు భర్తలు లేరూ...?"

"ఏమిటి నువ్వంటున్నదీ?"చివాల్న లేచి నిలబడ్డాడతను - "పెద్ద వాళ్ళు మనల్ని విడదీసి మెడలువంచి వేరే పెళ్ళి చేశారు. నీ మనసు మార్చగలరా? వాళ్ళ కిరాతకత్వానికి మనమెందుకు బలికావాలి కొత్తదాంపత్యానికి ఎడ్జెస్ట్ కాలేకపోయినాము. ఈ భిన్నధృవాలు కలవటం అసాధ్యం - అందుకే మనిద్దరం ఎక్కడైనా వెళ్ళిపోదాం - ఇవాళంతా ఆలోచించుకో రేపు ఇదేవేళకి ఇక్కడికొస్తాను. సుముఖంగా జవాబుచెప్తావుకదూ -" అతన్ని విభ్రాంతిలో ముంచి ఆమె వెళ్ళిపోయింది. అసలు అంత సాహసం ఎలా వేసిందో ఆమెకే తేలీదు అతన్ని చూసిన ఆ ఆవేశంలో మనసులో కోరిక ఉప్పెనలా చెలియలికట్ట దాటింది. అది ఏళ్ళూ ఊళ్ళూ.. ముంచితే...

పార్టీలో పూర్తిగా ఎంజాయ్ చెయ్యలేకపోయినాడు మురళీమోహన్ - మధ్యలో ఇంటికొచ్చేశాడు.

"అమ్మగారు గుడికెళ్ళారు.తాళంచెవి నాకివ్వలేదు బాబూ?" అన్నాడు నౌకరు.

"పక్కింట్లో ఇచ్చిందేమో అడిగిరా" అన్నాడు మురళి. అతనికి తనగది తలుపులు వేసుకుని కరువుదీరా ఏడవాలనిపిస్తున్నది. బయట నిలబడటం అసాధ్యమైపోతున్నది.

"నేను ... నేను ఆళ్ళింటి కెళ్ళలేదండి" అని నీళ్ళు నమిలాడు నౌకరు-

"ఏం?"

"నాను కొంచెం డిరింకు పుచ్చుకున్నానండి...ఆ యమ్మగార్ని గాని ఆ అయ్యగార్ని గాని సూడాలంటే..."

నవ్వొచ్చిందతనికి—

"నేనుమాత్రం తక్కువ పుచ్చుకున్నానా? నీకంటే ఉత్తముణ్ణా? ఈ రోజుల్లో అంత పవిత్రంగా ఉన్న ఆ మనుషులెవరో చూదాం" అంటూ వెళ్ళి తలుపుతట్టాడు.

తలుపుతెరిచిన వ్యక్తినిచూసి దిగ్భ్రాంతుడై పోయి చేతులుచాచాడు.

బిత్తరపోయింది ఆనంద—

చిన్నబోయిందతని మొహం -నన్ను నీ మురళిని మర్చిపోయావా ఆనందా! 'మురళీమోహనా! స్వామి!' అంటూ కవ్వించేదానివే,నా పాదాలపై పారిజాతాలుంచి, నీతోపాటు ఆనందమంతా దోచుకుపోయావు. నిన్ను మర్చిపోవాలని వ్యసనాలకి దాసుడినై పోయినాను. సర్వనాశనమైపోవటానికే సిద్ధపడ్డాను. గుండెల్లో బడబాగ్ని మండుతుంటే బయటికి మటుకు నిశ్చలంగా కన్పించటానికి ఎంతఅవస్థపడుతున్నానోతెలుసా ......"

"ఆఁ చక్కగా తెలుస్తున్నె మీ అవస్థా మీ వ్యసనాలూను. మీ దగ్గిరినించీకొట్టే ఆ వాసన చాలు- ఒకప్పుడు నేను ప్రాణంకన్న మిన్నగా ఆరాధించిన మురళీమోహన్ ఇంత పిరికివాడా అంటూ కనుబొమలు చిట్లించింది ఆనంద.

తలవంచుకున్నాడతను—

"మీకు నేనింకా గుర్తున్నానన్న మాట. ఇలా తాగి తందనాలాడి భవిష్యత్తూ



ఆరోగ్యమూ పాడుచేసుకుంటే నేను పొంగిపోతాననుకున్నారా? చాల్చాలు. నామీద ఏమాత్రం గౌరవభావమున్నా ఈ అలవాట్లు మానండి ప్లీజ్!" అంటూ చేతులు జోడించింది. ఆనంద కంఠగతమైన దుఃఖాన్ని అదిమిపట్టి.

"ప్రయత్నిస్తాను - కానీ మాట ఇవ్వలేను" నూతిలోంచి వచ్చినట్టుంది అతనిగొంతు నీరసంగా—

పక్కింట్లోవున్న నిన్ను చూడలేదంటే ఆశ్చర్యంవేస్తున్నది. ఈ మధ్యనే ఇక్కడికి వచ్చారుకదూ మీరు? పొద్దున పోయి ఏ రాత్రివేళో ఇంటికి వస్తాను. అంచేత..."

"ఔనుమరి. మీభార్యను చూడటానికే కాలం సరిపోకపోతుంటే ఇహ నన్నెక్కడ చూస్తారు?" చాలా సహజంగా నవ్వాలని ప్రయత్నించింది.

"పిచ్చి ఆనందా! నా భార్య సంగతి తెలిస్తే నువ్విట్లా మాట్లాడవు. అదట్లా

వుంచు — ఒకటడుగుతాను - ఏమీ అనుకోవుగదః" అన్నాడతను ఆంకుగా

"మీరడిగితే కాదనగలనా మురళీ మోహన్‌!" ఆర్ద్రంగా అన్నది కన్నీరు తుడుచుకుంటూ.

"ఖావిజీవితం గురించి మనం ఎన్ని కలలు కన్నాం—మన శృంగారంగురించి ఎన్ని ఊహలల్లుకున్నాం-ఎన్ని చెప్పినా ఒక్కసారీ తాకనివ్వలేదు నువ్వు ఇప్పుడు అడుగుతున్నా ఆనందాః ప్లీజ్‌ ఒక్కసారి నీ కౌగిట్లో కరిగిపోనీ-ఇంకే జన్మకేం అక్కర్లేదు నాకు. నీ దివ్యపరి ష్వంగంలో రేకెత్తిన పులకలను తల్చు కుంటూ జీవితమంతా గడపగలను. నీ మురళికి ఈ ఒక్కవరమూ ఇవ్వవాః ఏవీ నీ అధరాలుఃఈ మురళిపై మోహన రాగం పలకవాః" అంటూ ఆవేశంగా దగ్గిరకొచ్చాడు.

వణికిపోయింది ఆనంద.

"మీరేం మాట్లాడుతున్నారో మీకు అర్థమౌతున్నట్లు లేదు. కొత్తిగా మత్తులో వున్నారు" అన్నది.

అతని చెవికేం ఎక్కటంలేదు—

అలవికాని ఆత్రం అతన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. "ఏమిటండీః ఇది — వదలండి ముందు - ఛ - ఛ—మీరింత నీచంగా బిహేవ్‌ చేస్తారాః" గిజగిజ లాడిందామె - "నువ్వేన్ని అన్నా అను గానీ ఆనందాః ఈ ఒక్కసారికి వద ల్లేను - క్షమించు - అటు నీ జ్ఞాపకా లతోపాటు నాఖాత్యకూడా ఏడిపిస్తున్నది ఇటు నువ్వుకూడా తిరస్కరిసే నేనే మైపోవాలి చెప్పుః పెద్దల ధనదాహానికి అన్యాయంగా ఆహుతైపోతున్నాం మనం ముద్దగా మాట్లాడుతున్నాడతను.

ఈడ్చి చెంపమీద కొట్టింది ఆనంద-

చటుక్కున ఆమెని వదిలేశాడు మురళి. అప్పటికి స్పృహలోకి వచ్చా డతను.

"దయచేసి . ఈ చెంపమీదకూడా కొట్టవూ ఆనందా? కనీసం నా చెక్కిళ్ళ నైనా నీ అరచేతుల స్పర్శతో ధన్యం కానీ" అన్నాడు బరువుగా.

బావురుమన్నది ఆనంద "ఇంకొ కళ్ళతో పెళ్ళి నిశ్చయమైనపుడు ఎట్లైనా మనిద్దరం వెళ్ళిపోదాం రమ్మని ఎంత బ్రతిమలాడినా విన్నారుకాదు" అని-

"సర్లె - అంత ధైర్యమే నాకు వుంటే... అప్పుడు..."

"ఇప్పుడింత ధైర్యం వుందన్న మాట."

"ఆనందాః దేవతలాంటి నీమీద అత్యాచారం చెయ్యబోయినాకదూః ఆ మైకంలో ఒళ్ళు తెలీలేదు - ఈ రాక్ష సుణ్ణి క్షమించగలవా?" అని ఆర్ద్రంగా అడుగుతూ ఆమె ఆపాదమస్తకమూ కళ్ళనిండుగా చూసుకుని గబగబా వెళ్ళి పోయినాడు మురళీమోహన్—

ఉబికివచ్చే కన్నీటిని తుడుచుకుం

టోంది ఆనంద - యజ్ఞనారాయణ రానేవచ్చాడు.

ఆమె కన్నీళ్ళు గమనించనట్టే "ఇంకా పడుకోలేదా ఆనందా! దా-ఇలా-నా దగ్గిరికి-వచ్చి అలా భయపడతావేం? నేనేం భూతాన్నా? ఆ పట్టినభూతం వదిలిందిలే — ఇంక భయంలేదు -ఇంకా దగ్గరికిరావోయ్" అంటూ గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు.

ఇందాకట్నించీ జరిగిందంతా భర్త చూశాడేమోనని హడిలిపోతున్న ఆనంద గుండెమీంచి కొండంతబరువు దిగిపోయింది.

"ఏమిటమ్మాయ్! అలా అయిపోయినావు? ఈ జడపదార్థానికి నామీద ఇంత ప్రేమ ఎలా కలిగిందబ్బా! అనా? చెప్తాగాని ముందు ఈ పాతచీర విప్పేసి ఇందాక కట్టుకున్న ఆ తెల్లచీర కట్టుకురా" అంటూ హాయిగా నవ్వాడు యజ్ఞనారాయణ

* *

ఈరోజు భర్త ఆఫీసుకెళ్ళలేదు పైగా ఫ్రిజ్‌లోవున్న డ్రింక్ బాటిల్స్‌తీసి - పారేస్తున్నాడు. అయోమయంగావుంది ప్రభకి - ఇతని కన్నుగప్పి సాయంత్రం గుడికివెళ్ళటమెలాగ? అన్న దద దద ఏదో మొండిధైర్యంతో అన్నదే గాని తీరా ఇప్పుడు భయంవేస్తున్నది—

అంతలో నౌకరువచ్చి "అమ్మా! ఈ కవరు మీకిమ్మన్నారు. పక్కింటి బాబుగారు" అని ఒక కవరిచ్చి వెళ్ళాడు—



గది తలుపు వేసుకుని వణికే చేతుల్తో విప్పింది. చి|| సౌ|| చంద్రప్రభకి—

శుభాశీస్సులతో—

నెలరోజులు స్కూలుకి సెలవు పెట్టాను -తర్వాత ఇంకోవూరికి ట్రాన్స్

వర్ - నేను ఎదురుగా లేకపోతేనైనా కాస్త ప్రశాంతంగా ఆలోచించి జీవితం చక్కదిద్దుకుంటావని అక్కవేరే పెళ్ళి నిశ్చయమైనప్పుడు "ఇంక గత్యంతరం లేదు - నాతో వచ్చెయ్యి ఎక్కడైనా పోయి రిజిష్టర్ మారేజ్ చేసుకుందామని బతిమిలాడేను — భయపడిపోయి నిరాకరించేవు నువ్వు. చేతులు కాలాక ఇప్పుడేం సాహసంచేస్తే ఏంలాభంచెప్పు?"

ఈ నెలరోజులూ దక్షిణదేశమంతా తిరిగొస్తాం అనందా, నేనూ-ఒక్కమాట అశాంతితో కూడిన స్వార్థంకంటే, అవినీతితోకూడిన సౌఖ్యంకంటే శాంతితో కూడిన త్యాగం గొప్పది - ధర్మంతో కూడిన నిగ్రహం మంచిది. చేసిన తప్పు అనుక్షణం వెంట తరుముతుంటే ఉల్లంఘించిన వివాహనియమం అహరహం గుండెల్లో రంపపుకోత కోస్తుంటే సుఖమెక్కడుంటుంది? శాంతి ఎక్కడుంటుంది? మురికిగుంటలోని జీవులకీ;విజ్ఞానమయకోశం కలిగివున్న మనిషికీ తేడా ఇక్కడేవుంది — మనిషికి ఐహికసౌఖ్యం ఒక్కటే ప్రధానంకాదు. నువ్వు నన్ను పిరికివాడినని అసహ్యించుకున్నా నాకేం ఇబ్బందిలేదు-

నీ హృదయమంతా పరుచుకొనివున్న అనురాగం నాశనంచేస్తున్నానని అనుకోకు దాలు-నిజంగా నీ అనురాగం నీ భర్త హృదయానికి మాలికయై అలంకరించిందిప్పుడే - ఇప్పుడే ఈ ఉత్తరం చదివాకే - ఔనుగదూ ప్రభా! క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవడం ఎంత ప్రమాదమో తెల్సిందిగదూ?

నీవల్లనే నేనూ తప్పుదిద్దుకున్నాను- ఇప్పుడు నా ఇల్లాలి గుండెలో పొంగే సంతోషానికి నీకు కృతజ్ఞతలు చెప్తున్నాను - ఇంతసేపూ నేను చెప్పిందే మిటో అర్థంఅయిందిగా నా మాట వింటావుగా మరి? చివరిమాట - మీ దాంపత్యమొక అనురాగమాలికగా విరియాలని మనఃపూర్వకంగా కాంక్షిస్తున్నానమ్మా!

యజ్ఞనారాయణ—

ఆమె కళ్ళు అవిరళంగా వర్షించసాగినై.

తలుపుచప్పుడికి ఉలిక్కిపడి కళ్ళు తుడుచుకుని తలుపుతీసింది.

"ఏంచేస్తున్నావు ప్రభా!" ఆదుర్దాగా లోపలికి వచ్చాడు భర్త. ఉత్తరం అతని చేతిలో పెట్టేసి నిల్చుండిపోయిందామె- అంతా చదివి మడతలుపెడుతూ "ఔను త్యాగంలోవున్న మాధుర్యం, కర్తవ్యాచరణలోవున్న ఆనందం ఎందులోనూ లేవు ఎన్నిచేసినారావు గుర్తుంది ఆనందా అనుకుంటూ దీర్ఘంగా నిశ్వసించాడు మురళీమోహన్ చెంపతడుముకుని.

తర్వాత...

భయంభయంగా, లజ్జాభిరామంగా నిల్చివున్నభార్యవంక ఆదరంగా, ఆనందంగా, ప్రేమగా చూసి సమీపించాడు—